# పత్రికా ప్రకటన

పాఠశాల విద్యాశాఖ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక టెట్ నిర్వహణ

గౌరవ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 2011 సంవత్సరం కన్నా ముందు ఉపాధ్యాయులుగా నియమించబడి ప్రస్తుతం ఉపాధ్యాయులుగా పని చేస్తున్న వారందరూ తప్పనిసరిగా ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) లో ఉత్తీర్ణత సాధించవలసిన అవసరం ఉంది.

ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ యాజమాన్యం (ప్రభుత్వ / స్థానిక సంస్థ / APREIS / ప్రభుత్వ సంక్షేమ సంఘాల రెసిడెన్షియల్ / AP మోడల్ పాఠశాలలు / ప్రైవేట్ ఎయిడెడ్ / ఇతర ప్రభుత్వ) పాఠశాలలో పనిచేస్తున్న ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల కోసం ప్రత్యేకంగా ఉపాధ్యాయ అర్హత పరీక్ష నిర్వహించాలని నిర్ణయించడమైనది. ఈ ప్రత్యేక ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ నోటిఫికేషన్ 24.08.2026 వ తేదీన విడుదల చేయడం జరిగింది.

అభ్యర్థులకు తెలియజేయడమేమనగా, టెట్ నోటిఫికేషన్, ఇన్ఫర్మేషన్ బులెటిన్‌ను మరియు సిలబస్ http://cse.ap.gov.in / tet2dsc.apcfss.in వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచడం జరిగింది. వాటిని పూర్తిగా చదివి, అర్థం చేసుకున్న అనంతరం, తేదీ 25.08.2026 నుండి 24.09.2026 వరకు ఆన్‌లైన్ ద్వారా పరీక్ష ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని తెలియజేయడమైనది.

అక్టోబర్ నెల 05 వ తేదీ నుండి హాల్ టికెట్లు http://cse.ap.gov.in / tet2dsc.apcfss.in నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల ప్రత్యేక టెట్ పరీక్షలు 11.10.2026 వ తేదీ నుండి 21.10.2026 వ తేదీ వరకు ఉదయం మరియు మధ్యాహ్నము కంప్యూటర్ బేస్డ్ పద్ధతిలో నిర్వహించబడును. అభ్యర్థులకు ఎటువంటి సందేహాలు ఉన్నా డైరెక్టర్ అఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయము నందు ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ఈ క్రింది నంబర్లకు సంప్రదించవచ్చును. హెల్ప్ డెస్క్ అన్ని పని దినములలో ఉదయము 10.00 నుండి సాయంత్రము 5.30 వరకు పని చేయును.

**8121947387, 7995649286, 6281704160**


ఎం .వెంకట కృష్ణారెడ్డి
కన్వీనర్
స్పెషల్ టెట్ ఫర్ ఇన్ సర్వీస్ టీచర్స్
ఆంధ్రప్రదేశ్

| AP SPECIAL TET AUGUST 2026 SCHEDULE | | |
|---|---|---|
| **S.No** | **SUBJECT** | **DATES** |
| 1 | Date of Notification and Publishing of Information Bulletin | 24- 08-2026 |
| 2 | Payment of Fees through Payment Gateway | 25.08.2026 to 24.09.2026 |
| 3 | Online submission of application through http://cse.ap.gov.in | 25.08.2026 to 24.09.2026 |
| 4 | Online Mock Test availability | 25- 09-2026 |
| 5 | Download of Hall Tickets | 05-10-2026 Onwards |
| 6 | Schedule of examination | From 11-10-2026 to 21-10-2026<br>Both sessions in all days<br>Session-I: 9.30 AM to 12.00 Noon<br>Session-II: 2.30 PM to 5.00 PM |
| 7 | Release of Initial Key | 24 -10-2026 |
| 8 | Receiving of objection on Initial Key | From 25-10-2026<br>To 01-11-2026 |
| 9 | Release of final key | 10-11-2026 |
| 10 | Final results declaration | 15 -11-2026 |